Registered No. HSE/49. [Price : Rs.1-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 25 AMARAVATI, TUESDAY, 18th SEPTEMBER, 2018.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 18th September, 2018.

### L. A. BILL No. 25 of 2018

A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH MEDICAL PRACTITIONERS REGISTRATION ACT, 1968.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-ninth year of the Republic of India as follows,-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Medical Practitioners Registration (Second Amendment) Act, 2018. Short title and Commencement.

(2) It shall be deemed to have come into force with effect on and from the 23rd July, 2018.

**2.** In the Andhra Pradesh Medical Practitioners Registration Act, 1968 in section 15B, the provisos shall be omitted. Amendment of section 15B. Act No.23 of 1968.

**3.** The Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Ordinance, 2018 is hereby repealed. Repeal of Ordinance No. 5 of 2018.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Medical Practitioners Registration Act, 1968, was amended by Act No. 10 of 2013, making mandatory for the candidates obtaining PG Degree or Diploma, Higher Specialty in medicine to complete the service of Senior residency in the Hospitals run by Government for one (1) year, before getting registered with the Andhra Pradesh Medical Council for the purpose of providing medical services to the public.

However, the condition of rendering one year service as Senior Residency in the State is dispensed with to those persons having obtained the recognized foreign medical qualifications and rendered service in those countries, to enable them to extend specialist services in the State and to overcome the shortage of qualified post graduates.

Further that, the Andhra Pradesh Medical Practitioners Registration Act, 1968 was amended by Act No. 16 of 2018, exempting one year rural service in the Hospitals run by Government to the MBBS graduates before getting registered with the Andhra Pradesh Medical Council for the purpose of providing medical services to the Public.

The exemption is not applicable to the candidates obtaining PG Diploma or Degree or a Higher Specialty in medicine.

In the above circumstances and in view of the demand from Junior Doctors Association to remove the condition of Compulsory Government Service and give regular posting, it became necessary to exempt the Post Graduate doctors from rendering Compulsory Government service as senior residents.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Medical Practitioners Registration Act, 1968 (Act No.23 of 1968) suitably.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Ordinance, 2018 (A.P. Ordinance No.5 of 2018) was promulgated by the Governor on the 20th July,2018.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**NARA CHANDRABABU NAIDU**
CHIEF MINISTER

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Medical Practitioners Registration (Second Amendment) Bill, 2018, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**NARA CHANDRABABU NAIDU**
CHIEF MINISTER

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c)

ఆంధ్రప్రదేశ్ బిల్లులు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో

2018, సెప్టెంబరు 18వ తేదీన ప్రవేశపెట్టబడినది.

2018లోని 25వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ చట్టము, 1968ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు అరవై తొమ్మిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1\. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ (రెండవ సవరణ) చట్టము, 2018 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, 2018, జూలై 23వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2\. ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ చట్టము, 1968లోని 15బీ పరిచ్ఛేదములోని వినాయింపులను వదిలివేయవలెను. 15బీ పరిచ్ఛేదమునకు సవరణ. 1968లోని 23వ చట్టము.

3\. ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ (సవరణ) అధ్యాదేశము, 2018ను ఇందు మూలంగా రద్దు చేయడమైనది. 2018లోని 5వ అధ్యాదేశము రద్దు.

## ఉద్దేశాలు-కారణాలు

ప్రజలకు వైద్య సేవలను అందించే నిమిత్తం, ఆంధ్రప్రదేశ్ వైద్య కౌన్సిల్‌లో నమోదు చేయించుకొనడానికి ముందుగా వైద్య విద్యలో పిజి డిగ్రీ లేదా డిప్లొమో, హయ్యర్ స్పెషాలిటీను పొందటానికై అభ్యర్థులు ఒక (1) సంవత్సరంపాటు తప్పనిసరిగా ప్రభుత్వంచే నిర్వహించబడు ఆసుపత్రులలో సీనియర్ రెసిడెన్సీ సర్వీసును పూర్తి చేయాలని 2013లో 10వ చట్టం ద్వారా ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ చట్టం, 1968ను సవరించటం జరిగింది.

అయితే, రాష్ట్రంలో సీనియర్ రెసిడెన్సీగా ఒక సంవత్సరంపాటు సేవను అందించే షరతును, రాష్ట్రంలో స్పెషలిస్ట్ సేవలను అందించేందుకు వీలు కల్పించడానికి మరియు అర్హతగల పోస్టు గ్రాడ్యుయేట్ల కొరతను అధిగమించడానికి గాను గుర్తింపు పొందిన విదేశీ వైద్య అర్హతలను కలిగి ఉన్నట్టి మరియు సదరు దేశాలలో సేవను అందించినట్టి వ్యక్తులకు వర్తించకుండా చేయడమైనది.

అంతేకాకుండా, ప్రజలకు వైద్య సేవను అందించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ వైద్య కౌన్సిల్‌లో నమోదు చేయించుకొనడానికి ముందుగా ఎంబిబిఎస్ గ్రాడ్యుయేట్లకు ప్రభుత్వంచే నిర్వహించబడు ఆసుపత్రులలో ఒక సంవత్సరం పాటు గ్రామీణ సేవను మినహాయిస్తూ, 2018లోని 16వ చట్టం ద్వారా ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ చట్టం, 1968ను సవరించడం జరిగింది.

పిజి డిప్లొమో లేదా డిగ్రీ లేదా వైద్యంలో హయ్యర్ స్పెషాలిటీని పొందుతున్న అభ్యర్థులకు ఈ మినహాయింపు వర్తించదు.

పై పరిస్థితులు, మరియు తప్పనిసరి ప్రభుత్వ సర్వీసు నిబంధనను తొలగించడానికి మరియు రెగ్యులరు పోస్టింగును ఇవ్వడానికై జూనియర్ డాక్టర్ల సంఘం నుండి వచ్చిన అభ్యర్థన దృష్ట్యా, సీనియర్ రెసిడెంట్లుగా తప్పనిసరి ప్రభుత్వ సర్వీసును అందించడం నుండి పోస్టు గ్రాడ్యుయేట్ డాక్టర్లను మినహాయించడం అవసరమైనది.

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ చట్టము, 1968 (1968లో 23వ చట్టం)ను తగిన విధంగా సవరించాలని నిర్ణయించడమైనది.

శాసనమండలి నిరవధికంగా వాయిదావేయబడి సమావేశంలో లేనందుననూ మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలని నిర్ణయించినందున ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ (సవరణ) అధ్యాదేశం, 2018 (2018లోని 5వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశం)ను 2018, జూలై 20వ తేదీన గవర్నరు జారీ చేశారు.

ఈ బిల్లు, పై నిర్ణయాన్ని అమలు చేయడానికై సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశ పెట్టడం జరిగింది.

నారా చంద్రబాబు నాయుడు

ముఖ్యమంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ (రెండవ సవరణ) బిల్లు, 2018ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానము యొక్క 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

నారా చంద్రబాబు నాయుడు

ముఖ్యమంత్రి.

ఎం. విజయ రాజు,

రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.